ప్రజాశక్తి

గురువారం 27 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మంత్రి సురేష్‌ను సత్కరిస్తున్న బాలినేని

మేమంతా ఒకేతాటిపై ఉన్నాం..

డిఆర్‌సికి వెళ్లడం, వెళ్లకపోవడం

నా ఇష్టం..: బాలినేని

మెయిన్ 6లో

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా

నేడు ఒంగోలులో బహిరంగ సభ

5లో

ఒంగోలులో విద్యార్థినులను అభినందిస్తున్న శ్రీహర్షిణి యాజమాన్యం

ఇంటర్ ఫలితాలలో

మెరిసిన బాలికలు

- అధికశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు
- మొత్తంగా ఫస్టియర్‌లో 51 శాతం మందే పాస్..
- సెకండియర్‌లో 70 శాతం..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విద్యార్థినులు మెరిశారు. మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరంలో బాలురు కంటే బాలికలే అత్యధికులు ఉత్తీర్ణులై సత్తా చాటారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు బుధవారం రాత్రి విడుదలయ్యాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 51 శాతం ఉత్తీర్ణతతో ప్రకాశం జిల్లా 10వ స్థానంలో, సెకండియర్‌లో 70 శాతం ఉత్తీర్ణతో జిల్లా 7వ స్థానంలో నిలిచింది. 2లో

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒంగోలులోని ఐదో డివిజన్ గోపాలనగరం స్టోర్ బజార్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు మంత్రి, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలు తమ ఇళ్లవద్దకు వచ్చిన నేతలకు హారతులతో స్వాగతం పలికారు. మంత్రి, ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఐదో డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి, ఆరో డివిజన్ కార్పొరేటర్ చల్లా తిరుమల, వైసిపి నాయకులు సత్యనారాయణరెడ్డి, సైదా, ఉమర్, ఎందేటి రంగారావు పాల్గొన్నారు. **చీమకుర్తి** : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. చీమకుర్తి రామ్‌నగర్‌లో గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి లక్షలాది రూపాయల ప్రభుత్వ ఫలాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు,వైస్ చైర్మన్లు బి.వెంకటరెడ్డి, మాణిక్యం, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ యూత్ అధ్యక్షులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ టి. ఓబులరెడ్డి, కౌన్సిలర్లు సోమా శేషాద్రి,పాదిలి బాలకాశయ్య, రామ బ్రహ్మం పాల్గొన్నారు.**దర్శి** : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నట్లు దర్శి ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. దర్శిలోని పుట్టబజారులో గడప గడపూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, కౌన్సిలర్లు వివి.రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గడప గడపకూలో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

విఎన్‌జి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

ఒంగోలు కలెక్టరేట్ : విద్యార్థుల తల్లిదండ్రులపై దాడికి దిగిన విఎన్‌జి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిఇఒ పి.రమేష్‌ను ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నేతలు కోరారు. డిఇఒను బుధవారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఫీజుల విషయంలో తలెత్తిన వివాదం కారణంగా విద్యార్థుల ఎదుట రోడ్డెక్కి, చీపుర్లతో కొట్టుకున్న ఘటన విద్యాలయంలో జరగడం విద్యార్థుల తల్లిదండ్రులపై దాడికి దిగిన స్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణా చట్టప్రకారం ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టకపోవడంతో ఇలాంటి వివాదాలు తలెత్తాయన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, ఇందుకోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. డిఇఒ పి.రమేష్‌ను కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్.వినోద్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎల్. రాజశేఖర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టి. ప్రవీణ్ కుమార్, ఒంగోలు నగర అధ్యక్ష, కార్యదర్శులు సంపత్, హేమంత్, ఎస్ఎఫ్ఐ నాయకుడు వీరాస్వామి ఉన్నారు.

గ్రీన్‌ఫీల్డ్‌రహదారి ప్రవేశ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో జిల్లాకు ప్రయోజనం : జేసీ

ప్రజాశక్తి-పొదిలి

విజయవాడ – బెంగుళూరు మధ్య నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రహదారితో జిల్లాకు బహుళ ప్రయోజనాలు చేకూరనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని గోగినేనివారిపాలెం, ఉప్పలపాడు గ్రామాల మధ్య కర్నూలు – ఒంగోలు ప్రధాన రహదారిపై గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రవేశించే ప్రాంతాన్ని జాతీయ రహదారుల అధికారులతో కలిసి జేసి బుధవారం పరిశీలించారు. ఈ రోడ్డులో మధ్యలో ఉన్న గ్రానైట్ పాలిషింగ్ యూనిట్, రైతుల భూములు రహదారి నిర్మాణానికి అవసర మవుతాయని గుర్తించారు. ఉప్పలపాడు, గోగినేనివారిపాలెం, తలమళ్ల గ్రామాల్లో సుమారు 130 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంటుందని గుర్తించారు. ఒంగోలు, చీమకుర్తి ప్రాంతాలకు చెందిన పారిశ్రామిక ఉత్పత్తుల వాహనాలు, ప్రయాణీల వాహనాలు గ్రీన్‌ఫీల్డ్ హైవేలోకి ప్రవేశించేందుకు వీలుగా ఈ రహదారి దోహదపడుతుందన్నారు. రహదారి నిర్మాణానికి సుమారు 60 నుండి 70 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ విజయవాడ–బెంగుళూరు మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించేందుకు ఉద్దేశించిన ఈ రహదారితో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో జరుగుతున్న రీసర్వే వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు భాగ్యలక్ష్మి, సర్వేయర్ బ్రహ్మయ్య, ఇన్‌ఛార్జి ఆర్ఐ కిలారి సుబ్బారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని అమ్మనబ్రోలు ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాలలో ఐదు నుంచి ఎనిమిదో తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తు స్వీకరణకు ఈనెల 28 వరకూ గడువు పొడిగించిన ప్రిన్సిపల్ శైలజ ప్రియదర్శిని బుధవారం తెలిపారు. ఆసక్తి కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు తెలిపారు. డివైఎఫ్ఐ కార్యకర్తల కమిటీ సమావేశం పి.నరేంద్ర అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో టీచర్ పోస్టులు 45వేలు, లైబ్రరీ పోస్టులు ఆరువేలు, సచివాలయంలో 8వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. డిఎస్‌సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకుడు జి. శ్రీనివాసరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కెవి. పిచ్చయ్య, కమిటీ నాయకులు రవి,హజరత్,మల్లికార్జున పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన బాలికలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ప్రకాశం జిల్లా విద్యార్థులు మెరిశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి వారి ప్రతిభను చాటుకున్నారు. కెజిబివి, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు సైతం మంచి మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాలు 22 రోజులలోనే విడుదల కావటం గమనార్హం.

ఫస్టియర్‌లో 51 శాతం ఉత్తీర్ణత

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో 51 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సాధారణ కోర్సుల బాలుర విభాగంలో 11,318 మంది పరీక్షకు హాజరు కాగా 5159 మంది ఉత్తీర్ణులై 46 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. బాలికలు 12,462 మంది పరీక్షకు హాజరు కాగా 6,945 మంది ఉత్తీర్ణులై 56 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. ఒకేషనల్ కోర్సులలో బాలురు 1260 మంది పరీక్షకు హాజరు కాగా 557 మంది ఉత్తీర్ణులై 44 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. బాలికలు 1379 మంది హాజరు కాగా 846 మంది ఉత్తీర్ణులై 61 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు.

ఐదేళ్లలో ఉత్తీర్ణతా శాతం ఇలా..

సంవత్సరం	హాజరైనవారు	పాసైన వారు	ఉత్తీర్ణత	స్థానం
2019	226333	14336	54	10
2020	27586	14885	54	9
2021	31760	31760	100	-
2022	27958	14272	51.1	6
2022	27195	13507	51	10

సెకండియర్‌లో 70 శాతం ఉత్తీర్ణత

ఇంటర్ సెకండియర్ పరీక్షా ఫలితాలలో 70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సాధారణ కోర్సుల బాలుర విభాగంలో 9752 మంది పరీక్షకు హాజరు కాగా 6323 మంది ఉత్తీర్ణులై 65 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. బాలికలు 10,992 మంది పరీక్షకు హాజరు కాగా 8154 మంది ఉత్తీర్ణులై 74 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. ఒకేషనల్ కోర్సులలో బాలురు 1337 మంది పరీక్షకు హాజరు కాగా 864 మంది ఉత్తీర్ణులై 64 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. బాలికలు 1152 మంది హాజరు కాగా 918 మంది ఉత్తీర్ణులై 61 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు.

ఐదేళ్లలో ఉత్తీర్ణతా శాతం ఇలా ..

సంవత్సరం	హాజరైనవారు	పాసైన వారు	ఉత్తీర్ణత	స్థానం
2019	23481	15883	68	9
2020	23590	13956	59	7
2021	29897	29897	100	-
2022	22567	16136	58.5	66
2023	23594	16259	70	7

బింగినపల్లిలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి -శింగరాయకొండ

మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. తొలుత వైస్ ఎంపిపి సామంతుల రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శింగరాయకొండ వద్ద నున్న జాతీయ రహదారి నుంచి బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బింగినపల్లిలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సెంటర్‌లో వైసిపి జెండాను ఎగుర వేశారు. అశోక్‌బాబు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో 75 వేల గహాల సందర్శించిన సందర్భ:గా సామంతుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కట్ చేశారు. అనంతరం గడప గడపూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వరికూటి అశోక్ బాబు సతీమణి లక్ష్మి, ఎంపిపి కట్టా శోభారాణి, వైసిపి ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, షేక్ సలీం బాషా, పామార్తి మాధవరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న అశోక్‌బాబు

'గడప గడపకూ' సర్పంచి దూరం

బింగినపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామ సర్పంచి జెట్టి విజయలక్ష్మి, ఆమె వర్గీయులు దూరంగా ఉన్నారు. సర్పంచి వర్గీయులు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి దూరంగా ఉండటంపై పెద్ద ఎత్తున చర్చ సాగింది.

'వెలిగొండ' సందర్శన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. హనుమంతునిపాడు మండల టిడిపి నాయకులతో వెలిగొండ ప్రాజెక్టును బుధవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను అధికారం చేపట్టిన సంవత్సరం కాలంలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, ముష్వా రంగసాయి,కందుల వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

బాపట్లజిల్లా, భట్టిప్రోలు మండలం, కొనేటిపురం గ్రామానికి చెందిన జొన్న పెద వెంకటేశ్వరరావు S/O నరసింహులు అను నాకు గల సర్వే నం.38–2లో 0.30 సెంట్లు కు సంబంధించిన డాక్యుమెంట్‌నం.42/1952 వాల్యూమ్ నం181,పేజీ 221,సర్వే నం.39–4ఎ 0.20 సెంట్లు,డాక్యుమెంట్ నం.264/1925 Vol నం.9,పేజ్ 284,285,సర్వే నం.56/4 B 0.28 సెంట్లుకు డాక్యుమెంట్ నం.1028/1933, Vol నం.59, పేజి నం.400, 401,సర్వే నం.57–1B0.33.5 సెంట్లు, డాక్యుమెంట్ నం.1847/1938, Vol నం.101,పేజీ 228 to249, సర్వే నం.57–5A 0.12 సెంట్లు డాక్యు మెంట్ నం.753/1961 Vol నం.229,పేజీ నం.316.317 లో బుక్ 1 ప్రకారం కలిగిన దస్త వేజులు ది.20.4.23 న కొనేటిపురం నుండి భట్టిప్రోలు వస్తుండగా మార్గ మధ్యంలో జారి పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు పంపగలరు.

ఇట్లు
జొన్న పెదవెంకటేశ్వర్లు
కొనేటిపురం, భట్టిప్రోలు మం.
సెల్ నం.9866872149.

గ్రానైట్ బండల లారీ హల్‌చల్

- కోడిగుడ్ల లారీని, మరో కారును ఢీకొట్టిన వైనం
- నేలపాలైన కోడిగుడ్లు - రూ.6 లక్షల నష్టం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రానైట్ బండల లారీ రెండు వాహనాలను ఢీకొట్టింది. చీమకుర్తి నుంచి రామాయపట్నంకు గ్రానైట్ రాళ్లతో వెళ్తున్న లారీ జాతీయ రహదారిలోని జీవీఆర్ ఫ్యాక్టరీ దగ్గరలో రాయల్ హెూటల్ వద్ద ఆగి ఉన్న కోడిగుడ్ల లారీని ఢీకొట్టింది. గ్రానైట్ లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండ డంతో లారీ పక్కకు పోయి ముందుగా కారును ఢీకొట్టి ఆ తర్వాత కోడిగుడ్ల లారీని ఢీకొట్టింది. కారు బాపట్ల జిల్లా పర్చూరు నుంచి తిరుమలకు వెళుతోండగా ఈ ప్రమాదం జరిగింది. కారు స్వల్ప ప్రమాదంతో బయటపడింది. కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం లేదు. కారును ఢీకొట్టిన తర్వాత ఆ హెూటల్ వద్ద ఆగి ఉన్న కోడిగుడ్ల లారీని గ్రానైట్ బండల లారీ ఢీకొనడంతో పెద్ద ప్రమాదమే జరిగింది. గ్రానైట్ బండల లారీ డ్రైవర్ శ్రీశైలానికి చెందిన రంగయ్య లారీలో ఇరుక్కొని పోవటంతో జాతీయ రహదారి పోలీసులు ఆయనను బయటకు తీశారు. హైదరాబాదు నుంచి గూడూరుకు వెళుతూ టిఫిన్ కోసం కోడిగుడ్ల లారీ అక్కడ ఆగి ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రూ.6 లక్షల విలువ చేసే కోడిగుడ్లు నేలపాలయ్యాయి. హైవే మొబైల్ పోలీసులు, సింగరాయకొండ పోలీసులు అర్ధరాత్రి ఘటనా స్థలానికి చేరుకొని గ్రానైట్ బండల టిప్పర్ డ్రైవర్ రంగయ్యను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ ఫిరోజా ఫాతిమా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిగుడ్ల లారీని ఢీకొట్టిన గ్రానైట్ బండల లారీ

రోడ్డుపాలైన కోడిగుడ్లు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి మురళీకృష్ణ

కౌన్సిలర్ హత్య కేసులో నిందితులు అరెస్టు

- ఆధిపత్యపోరుతోనే రామకృష్ణ హత్య
- హత్య నేరానికి పాల్పడిన ఏడుగురు అరెస్ట్
- హత్య కేసు వివరాలను వెల్లడించిన రేపల్లె డిఎస్పి టి మురళీకృష్ణ

ప్రజాశక్తి-రేపల్లె

ఆధిపత్య పోరు, ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో తలెత్తిన వివాదం అన్నే రామకృష్ణ హత్యకు దారి తీశాయని రేపల్లె డిఎస్‌పి టి మురళీకృష్ణ పేర్కొన్నారు. రేపల్లెలో ఈ నెల 17వ తేదీ రాత్రి దాడికి గురై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఏప్రియల్ 18వ తేదీ కౌన్సిలర్ అన్నే రామకృష్ణ మరణించాడు. రామకృష్ణ భార్య సుధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్‌పి మురళీకృష్ణ మాట్లాడుతూ హతుడు రామకృష్ణ, పరిటాల యువసేన నాయకుడు దండమూడి వెంకట ధరణీకుమార్ తెలుగుదేశం పార్టీకి చెందినవారని తెలిపారు. అయితే కొంతకాలం నుంచి వీరి మధ్య పార్టీలో ఆధిపత్య పోరు ఉందన్నారు. కౌన్సిలర్ రామకృష్ణపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టటంతో, ఇరువురి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ధరణీ కుమార్ తన అనుచరులతో కలిసి రామకృష్ణ హత్యకు వ్యూహరచన చేసినట్లు తెలిపారు. 17వ తేదీ రాత్రి ఒంటరిగా వస్తున్న రామకృష్ణను ఇసుకపల్లి ఎస్బిఐ ఏడిబి బ్యాంకు వద్ద ఇనుప రాడ్లతో దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో గాయపడిన రామకృష్ణ మృతి చెందాడు. అన్నే రామకృష్ణపై దాడి చేసి హత్య చేసిన ధరణీ కుమార్, కె పవన్ బాబు, యలవర్తి రాజేష్, ఉప్పల యోగేంద్ర, రేపల్లె పాపారావు, దివి శివ పృథ్వీ, తుమ్మల కృష్ణ చైతన్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. రేపల్లె పట్టణ సిఐ విజయచంద్ర, ఎస్ఐ రజాక్, సిబ్బంది పాల్గొన్నారు.



డాక్టరేట్లు పొందిన రీసెర్చ్ విద్యార్థులతో ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణ

పంగులూరు వాసి ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణకు

నాగాలాండ్‌లో ఘన సన్మానం

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు గ్రామవాసి, ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణకు సోమవారం నాగాలాండ్‌లో ఘన సన్మానం జరిగింది. నాగాలాండ్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా ఆయన అందించిన సేవలకు, ఆయన దగ్గర రీసెర్చ్ విద్యార్థులుగా పనిచేసి డాక్టరేట్ పట్టాలు పొందిన 8 మంది విద్యార్థులు, ఆయనను ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. వీరనారాయణ పంగులూరు గ్రామంలో ఓ రైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి బత్తుల ఆదిశేషయ్య, తల్లి సింగమ్మ. పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1973లో 10వ తరగతిని పూర్తి చేసుకొని, ఇంటర్ మీడియట్, డిగ్రీ కోర్సులను చీరాలలోని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో చదివారు. 1978లో విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఎస్సీ, పిహెచ్‌డి చేశారు. తరువాత ప్రకాశం జిల్లాలోని ఇనుపధాతు నిక్షేపాల గురించి పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలకు గాను 1987వ సంవత్సరంలో ఆంధ్ర యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. 1987 నుంచి 1996 సంవత్సరం వరకు, ఆంధ్ర యూనివర్సిటీలో రీసెర్చ్ సైంటిస్ట్‌గా పని చేశారు. 1997వ సంవత్సరంలో నాగాలాండ్ కేంద్ర విశ్వవిద్యాలయంలో వీరనారాయణ ప్రొఫెసర్‌గా చేరాడు. అప్పటి నుంచి విద్య బోధనతో పాటు, పరిశోధనలు కూడా కొనసాగించారు. వీరనారాయణ పరిశోధనలు ముఖ్యంగా నాగాలాండ్ ఖనిజ నిక్షేపాలు, భూమి, జలాల మీద జరిగాయి. ఆయన పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి. ఈ పరిశోధనలో భాగంగా ఆయన అమెరికా, జపాన్ దేశాల్లో పర్యటించి వచ్చారు. ప్రొఫెసర్ వీరనారాయణ ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థులు డాక్టరేట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా రీసెర్చ్ విద్యార్థులు వీరనారాయణను ఘనంగా సన్మానించారు. ఆయన ప్రస్తుతం నాగాలాండ్ యూనివర్సిటీలో భూగర్భ శాస్త్ర విభాగానికి అధిపతిగా ఉన్నారు. ప్రొఫెసర్ వీర నారాయణ పంగులూరు గ్రామవాసి కావడం, పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కావటం పట్ల పలువురు పంగులూరు గ్రామస్తులు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అభినందనలు తెలియజేస్తున్నారు.

హామీలను 95 శాతం అమలుచేస్తున్నాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన హామీలను నూటికి నూరు శాతం పూర్తి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఇందిరా హనుమారెడ్డి, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సూరెడ్డి రామసుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కుందురు సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ మురారి సుబ్బమ్మ, వైస్ సర్పంచ్ వెంకటసుబ్బులు, ఆరికట్ల వెంకటనారాయణరెడ్డి, జయరామిరెడ్డి, చెరుకుల సుబ్బారెడ్డి, నడింపల్లి మల్లికార్జునరెడ్డి, పార్టీ అధ్యక్షులు మురారి, సర్పంచ్‌లు అంజనేయులు, శ్రీనివాసరెడ్డి, శిఖామణి, రామిరెడ్డి, కాశయ్య, తిరుమల బాలసుబ్బమ్మ, నవ్య, రమణయ్య, వైస్ ఎంపీపీ కె.సుజాత, కో ఆప్షన్ సభ్యులు షేక్ అక్బర్‌అలీ, ఎంపీటీసీలు తిరుపతిరెడ్డి, పార్వతి, రమేష్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, నాయకులు కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషయ్య, రవి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తర్లుపాడు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

డీఎస్పీల బదిలీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన డీఎస్పీల బదిలీలలో చీరాల డిఎస్పి శ్రీకాంత్‌కు స్థానచలనం కలిగింది. ఆయన్ను ఎన్టీఆర్ జిల్లా గుడివాడ డిఎస్పీగా బదిలీ చేశారు. చీరాల డిఎస్పీగా అనంతపురం జిల్లా పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఎస్ ప్రసాదరావును నియమించారు. అలానే బాపట్ల పోలీస్ సబ్ డివిజన్ డిఎస్పి ఏ శ్రీనివాసరావు కూడా ఆత్మకూరుకు బదిలీ అయ్యారు. అయితే ఆయన స్థానంలో బాపట్ల డిఎస్పీగా ఎవరినీ నియమించలేదు.

బీమా సాయం అందజేత

ప్రజాశక్తి-పంగులూరు

గుండెపోటుతో మరణించిన వ్యక్తి కుటుంబానికి, వైఎస్ఆర్ బీమా పథకం కింద బుధవారం పంగులూరు ఎంపీడీవో పదివేల రూపాయలను అందజేశారు. పంగులూరులోని దళిత కాలనీకి చెందిన తిప్పగుడిశ ఆనందరావు సోమవారం గుండెపోటుతో మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆనందరావు కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద లక్ష రూపాయలు మంజూరయ్యాయని ఎంపీడీవో రమణమూర్తి తెలిపారు. ఆనందరావు అంత్యక్రియల నిమిత్తం పది వేల రూపాయల నగదును బుధవారం మృతుడు ఆనందరావు భార్య అంజమ్మకు అందజేశారు. మిగతా 90 వేల రూపాయలు అంజమ్మ బ్యాంకు ఖాతాకు జమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరు గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ రామారావు, పంగులూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ లామ్ సునీత, పంగులూరు 2 సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

సముద్ర ఉత్పత్తుల కోసం ప్లాంట్లు

ప్రజాశక్తి-నిజాంపట్నం

మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో క్లస్టర్ మోడ్‌లో వెయ్యి మంది సభ్యులతో సముద్ర ఉత్పత్తులను ఆరోగ్యకరమైన వాతావరణంలో తయారు చేసేందుకు కలెక్షన్ ప్లాంట్, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని సెర్ప్ జీవనోపాధుల డైరెక్టర్ ఎస్ పద్మావతి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో జరిగిన మత్స్యకారుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమావేశానికి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి అర్జునరావు అధ్యక్షత వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ రూ.5 కోట్ల ప్రాజెక్టులో 90 శాతం సబ్సిడీ, 10 శాతం లబ్ధిదారుల వాటా అని తెలిపారు. ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ పి సురేష్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయటం వల్ల సభ్యులు ఆర్థికాభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ అసిస్టెంట్ డైరెక్టర్ సరళ, టెక్నీషియన్ శ్రీనివాస్ ఏరియా ఆర్డినేటర్ పి.రమాదేవి,ఏపీఎం కపాసాగర్, ఈఓపిఆర్డీ ఉహారని ఎంఎస్ ప్రెసిడెంట్ శ్రీలక్ష్మి, సిసిలు వివోఏలు పాల్గొన్నారు.

17 మంది విద్యార్థులకు సి సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-చీరాల

ఎన్‌సిసి విద్యార్థి దేశభక్తి, క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని చీరాల ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ పేర్కొన్నారు. ఎన్‌సిసిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం బుధవారం కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ ఎన్సిసి క్యాండేట్లు దేశభక్తితో, క్రమశిక్షణలో ముందు ఉంటారని ఏ విషయాన్ని అయినా సమర్థంగా చేయగలుగుతారని తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి ఉండటం చాలా అరుదని, అటువంటి ఎన్‌సిసి చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఉండటం, అందులో విద్యార్థులు అద్భుతంగా రాణిస్తుండటం మరింత గర్వకారణమని అన్నారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ఎంతో అవసరమని, అది ఎన్‌సిసిలో సహజ సిద్ధంగా లభిస్తుందని చెప్పారు. వీరితోపాటు ఎన్‌సిసిలో సీనియర్స్‌గా పదోన్నతి పొందిన ఆరుగురు విద్యార్థులను అభినందించారు. ఎన్‌సిసిలో నేర్పే క్రమశిక్షణ జీవితంలో ఎదగటానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి జి హరీష్, హెచ్ఓడిలు బషీరా, డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాసరావు, ప్రకాష్‌రాజ్, ధనలక్ష్మి, ఆచార్యులు, సహాయ ఆచార్యులు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రైవేట్ కళాశాలల హవా

- అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు
- కళాశాలల వద్ద పండుగ వాతావరణం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్ పరీక్షలలో ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు హవాను కొనసాగిస్తూ విజయ దుందుభి మోగించారు. విద్యార్థినీ, విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. దీంతో ఆయా కళాశాలల యాజమాన్యాలు మిఠాయిలు పంచుకొని బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కళాశాలల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

ఒంగోలులోని నాగభైవర కాలేజీలో విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న అధ్యాపకులు, సరస్వతి కాలేజీలో వివరాలు మీడియాకు తెలియజేస్తున్న కళాశాల యాజమాన్యం

శ్రీ సరస్వతి విజయ దుందుభి

ఇంటర్మీడియట్ - 2023 పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యార్థినీ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలలో 470 మార్కులకు 466 మార్కులతో కె సాయికిరణ్, 465 మార్కులతో ఎన్ అక్షయ ఇంద్రసేనారెడ్డి నిలిచారు. 470కి 465 మార్కులపై ఇద్దరు, 464 మార్కులను 11 మంది విద్యార్థులు సాధించారు. 460 మార్కులను 53 మంది అందుకున్నారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో 1000కి 987 మార్కులు ఒకరు, 986 మార్కులు ఇద్దరు శ్రీ సరస్వతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను శ్రీ సరస్వతీ విద్యాసంస్థల ఛైర్మన్, కరస్పాండెంట్ ఆవుల వెంకట రమణారెడ్డి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకుల సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఆవుల గణేష్ రెడ్డి, ఆవుల గంగా శంకర రెడ్డి, సిఇఒ సురేష్, డీన్లు, ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నాగ భైరవకు అత్యుత్తమ మార్కులు

ఇంటర్ పథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో శ్రీ నాగభైరవ-విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఓవరాల్‌గా జిల్లాలో అత్యధిక పాస్ పర్సెంటేజ్‌తో పాటు మార్కుల సాధనలోనూ ముందున్నారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కంటి హరిణి శ్రీ 1000 మార్కులకు 98శాతం మార్కులు, బిఎస్‌పిసిలో వి నందిని 1000 మార్కులకు గాను 980 మార్కులు, కె ఉత్తర 978 మార్యులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో వి దివ్యశ్రీ 470కి 461 మార్కులు సాధించారు. మొత్తం 220 సీనియర్ ఇంటర్- విద్యార్థుల్లో 75 మంది 900 పైగా మార్కులు సాధించారు. మొత్తం విద్యార్థులలో ఇది 34 శాతం కావడం విశేషం. 980 పైగా మార్కులు ఆరుగురు విద్యార్థులు, 970 పైగా మార్కులను 17మంది, 950 పైగా మార్కులను 35 మంది, 900 పైగా మార్కులను 75 మంది విద్యార్థులు అందుకున్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, సహకరకించిన ఉపాధ్యాయులను శ్రీ నాగభైరవ విద్యా సంస్థల ఛైర్మన్ నాగభైరవ వీరబాబు అభినందించారు.

ఎన్‌ఆర్‌ఐ విద్యార్థుల జయభేరి

ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470కి 464, 461 మార్కులతో మోహన్ వెంకట కృష్ణ, ఎస్‌కె షాకీరా, కె.సాయి రమ్య సాధించారు. జూనియర్ బైపిసి విభాగంలో 440కి 433 మార్కులను కె.యశస్వి, సీనియర్ ఎంపిసి విభాగంలో 1000కి 982, 982 మార్కులను బి.అగస్త్య అనిరుధ్, సిహెచ్ రాఘవ సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో 1000కి 981 మార్కులను వి.హనిస్కా సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 450కి పైగా 20 మంది, సీనియర్ విభాగంలో 950కి పైగా 15 మంది విద్యార్థులు సాధించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్ పి.సురేష్, ప్రిన్సిపల్ టి.మురళీకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీహర్షిణి విద్యార్థుల విజయభేరి

బుధవారం నాడు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఒంగోలులోని శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్పులు సాధించారు.

సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి విభాగంలో ఇందుర్తి సాయి మానస 991 మార్కులతో జిల్లా మొదటి స్థానాన్ని సాధించింది, కె రేణుకా చౌదరి అని విద్యార్థిని 988 మార్కులతో రెండో స్థానాన్ని, పులి అమృత 985 మార్కులతో మూడో స్థానాన్ని సాధించారు. బైపిసి విభాగంలో వి భావన, వి స్రవంతి 981 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. ఎంఈసి విభాగంలో షేక్ నాజియా 962 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించింది. 15 మంది 980 మార్కులకు పైగా సాధించారు. మరో 50 మంది 950 పైగా మార్కులు సాధించారు. 108 మంది 900 పైగా మార్కులు సాధించారు.

జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కుంచాల మేఘన 463 మార్కులతో మొదటి స్థానాన్ని, చప్పిడి స్ఫూర్తి 461 మార్కులతో రెండో స్థానాన్ని, ఫిజి బేగం 460 మార్కులతో మూడో స్థానాన్ని సాధించారు, బైపిసి విభాగంలో ఆవుల అర్చన 422 మార్కులతో మొదటి స్థానాన్ని, డి ప్రియాంక 420 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించింది.ఎంఈసి విభాగంలో 461 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించింది. 450 మార్కులు పైగా సాధించిన విద్యార్థుల సంఖ్య 25, 400 మార్కులు పైగా సాధించిన విద్యార్థుల సంఖ్య 96.

ఈ సందర్భంగా కాలేజీలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ అతి తక్కువ మంది విద్యార్థినులతో ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు, విద్యార్థినులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కాలేజీ స్థాపించిన నాటి నుంచి అతి తక్కువ మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో జిల్లా, రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సంవత్సరం నుంచి ఏడుగుండ్లపాడు వద్ద 13 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఇంటర్మీడియట్ బాయ్స్ క్యాంపస్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కరణం నారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు.

ఉమామహేశ్వర' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఒంగోలు

ఇంటర్ ఫలితాలలో ఉమామహేశ్వర జూనియర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి విద్యార్థిని అత్యధికంగా 989 మార్కులు సాధించారు. ఆర్. లలిత కుమారి 987మార్కులు, బైపిసి గ్రూపులో డి. గాయత్రి 987, యు. శార్వాణి982,డి.శివశంకర్ 978 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థు లను కళాశాల డైరెక్టర్లు సి. విజయలక్ష్మి, సి.ఉమామ హేశ్వరరావు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నామినేని బ్రాహ్మణి

ప్రజాశక్తి-బాపట్ల: ఇంటర్మీడియట్‌లో బాపట్ల శ్రీచైతన్య విద్యార్థులు అత్యం త ప్రతిభను కనబరిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో గండూరి దివ్య 470/467 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచా రు. బైపిసి విభాగంలో కొండపాటూరి గోపినాథ్ 440/435 మార్కులు సాధించా డు. అదేవిధంగా సీనియర్ ఇంటర్లో ఎంపీసీ విభాగంలో నామినేని బ్రాహ్మణి 1000/988 మార్కులు సాధించారు. సినియర్ బైసీపీ విభాగంలో ఎన్ రేవతి 1000/983 అత్యధిక మార్కులను సాధించిందని కళా శాల డీన్ వై చంద్రశేఖర్, దుర్గా ప్రసాద్, అసోసియేట్ డీన్ మోహ నరావు, ప్రిన్సిపాల్ కె వేణుగోపాల్ విద్యార్థులను అభినందించారు. విజిఆర్ఎం కళాశాలలో సీనియర్ ఎంపిసి విభాగంలో ఆర్ దేదీప్య సాయిశ్రీ 1000/989 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ శ్రేణిలో నిలిచారు.

'విజ్ఞాన భారతి' విజయ ప్రభంజనం

కుమార్ శివసాయి, మోహనప్రియ

ప్రజాశక్తి-చీరాల: సీనియర్ ఇంటర్ ఏప్రిల్ 2023 ఫలితాలలో విజ్ఞాన భారతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ప్రభం జనం సృష్టించారు. అంకిత భావం కలిగిన నిష్ణాతులైన అధ్యాపక బృందం యొక్క శిక్షణతో పాటు యాజమాన్య మార్గదర్శకత్వమే విద్యార్థుల అత్యున్నత విజయాలకు కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మేజర్ తోట రోశయ్య తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో గౌరాబత్తుని కుమార శివ సాయి 1000 మార్కులకు గాను 989 మార్కులు, బైపిసి విభాగంలో గుమ్మడి మోహనప్రియ 1000 మార్కులకు గాను 985 మార్కులు సంపాదించి రికార్డు సృష్టించారు. కాగా జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో సంగుల అక్షర, టంకాల కుసుమ కుమారిలు 470 మార్కులకుగాను 463 మార్కులు సంపాదించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో గోంగనబోయిన వర్షిణికి 440 మార్కులకు గాను 427 మార్కులు సంపాదించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో డైరెక్టర్స్ టి భూపేంద్రరావు, ఎం బ్రహ్మయ్య, జి సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ జి రామాంజనేయులు, ప్రిన్సిపాల్ పి నాగమల్లేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు

శ్రీప్రతిభ విద్యార్థుల విజయకేతనం

ఒంగోలు : ఇంటర్ ఫలితాల్లో శ్రీప్రతిభ విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో పిచ్చపాటి తేజస్విని 989 మార్కులు, ఆవుల శ్రీజ, మేడూరి హారిక, పచిపాల నరేష్‌కుమార్ 987 మార్కులు సాధించారు. వెన్నా సుమిత్రాదేవి 986 మార్కులు, గడ్డం మధు, మారంరెడ్డి త్రికోటేశ్వరరెడ్డి, అనెకెళ్ల సంధ్య,ఆరికట్ల దివశ్రీ 985 మార్కులు సాధించారు. 980కిపైగా మార్కులు 30 మంది విద్యార్థులు సాధించారు. బైపిసిలో బొజ్జా పూర్ణిమ 985 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్‌లో నందికంటి వెంకటతరుణ్, ఆకుల పావని, దాసరి మమత, ప్రియాంక, పద్మావతి 464 మార్కులు సాధించారు.జ్ఞాపిత,నందినీ చౌదరి, బత్తుల తరుపతిరాయుడు 463 మార్కులు సాధించారు. పూర్ణచంద్రరావు, నల్లూరి మైత్రి 461 మార్కులు సాధించారు. బైపిసిలో చిన్నపురెడ్డి వైష్టవి 430 మార్కులు సాధించాడు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ కాలేజీ అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ సీతా రామాంజనేయులు, సిఇఒ జయప్రకాష్ నారాయణ్ అభినందించారు.

నందిని

రంగ తిరుపతి

హారిక

సత్తా చాటిన శ్రీగౌతమి విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో శ్రీగౌతమి జూనియర్ కళాశాల విద్యా ర్థులు సత్తా చాటారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో మార్కాపురం డివిజన్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో చావా పోలేశ్వరి 987/1000, ఐనోలు నందిని 978/1000 మార్కులు, బైపిసి విభాగంలో రాగులకొల్లు నాగతిరుపతి 973/1000, గాలి రంగదీక్షిత 65/1000 మార్కులు సాధించారు. మొదటి సంవ త్సరం ఎంపిసి విభాగంలో ఈదర వెంకటప్రశాంత్‌రెడ్డి 456/470, మల్లెబోయిన శ్రీరాం 453/470, బైపిసి విభాగంలో వెన్నా హారిక 413/440 మార్కులు సాధిం చారు. ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు పైగా 16 మంది విద్యార్థులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీగౌతమి విద్యా సంస్థల ఛైర్మన్ కనుమర్ల గుండారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్‌వి. సత్యనారాయణ, విద్యాసంస్థల ఇన్‌ఛార్జి కనుమర్ల శ్రీరామ్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

గౌతమి కాలేజీ విద్యార్థినికి 991 మార్కులు

దర్శి : ఇంటర్ ఫలితాల్లో దర్శి పట్టణంలోని గౌతమి జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో మిడతూరి పవిత్ర 991 మార్కులు సాధించింది. బైపిసిలో నిఖిత 980 మార్కులు సాధించి పట్టణంలోనే మొదటిస్థానంలో నిలిచింది. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో నతానియేలు 461 మార్కులు, సింధుశ్రీ 460 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ గుండారెడ్డి, ప్రిన్సిపల్ నాగేంద్ర బాబు అభినందించారు.

'జాహ్నవి' విజయదుందుభి

ప్రజాశక్తి-ఒంగోలు

ఇంటర్ ఫలితాలలో జాహ్నవి నీట్ అండ్ ఐఐటి అకాడమీ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. బైపిసి జూనియర్ ఇంటర్‌లో డి.డానియల్ 431/440 సాధించాడు. 14 మంది 400కు పైగా మార్కులు సాధించారు. బైసిపి సీనియర్ ఇంటర్‌లో వైష్ణవి తులసి 982/1000 మార్కులు సాధించింది. 900కు పైగా 20 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో ఎం. నిహారికరెడ్డి 459/470 మార్కులు సాధించింది. 400కు పైగా 20 మంది సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో టి.మహేంద్ర 982/1000 మార్కులు సాధించాడు. 900కు పైగా 6 విద్యార్థులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన జాహ్నవి నీట్ మరియు ఐఐటి అకాడమీ డైరెక్టర్ పి.జనార్దన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు అధ్యాపక బందానికి అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ జనార్ధన్

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా

నేడు ఒంగోలులో బహిరంగ సభ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

దేశ వ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ నగర కమిటీల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం..దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 30 వరకూ ప్రచార భేరి చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా గురువారం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ పాల్గొంటారని తెలిపారు. నగర ప్రజలు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

నలుగురు డిఎస్‌పిలు బదిలీ

ఒంగోలు క్రైం : ప్రకాశం జిల్లాలో నలుగురు డిఎస్‌పిలకు స్థానచలనం కలిగింది. ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజుకు హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన స్థానంలో విజలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెండ్ డిఎస్‌పి టి.అశోక్‌వర్ధన్ నియమించారు. దిశా డిఎస్‌పి ఎ. పల్లపురాజు గురజాల డిఎస్‌పిగా బదిలీ అయ్యారు. మార్కాపురం డిఎస్‌పి ఎం.కిషోర్‌కుమార్ అమలాపురం డిఎస్‌పిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆయణ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి జి. వీరరాఘవరెడ్డిని నియమించారు.

ఉపాధి పనులు పరిశీలన

పిసిపల్లి : ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న వ్యవసాయ కార్మికుల మస్టర్ రోల్ విధానాన్ని మార్చాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ బుధవారం చేశారు. మండల పరిధిలోని విజయనగర కాలనీ ఆదర్శనగర్ కాలనీ నిర్వహిస్తున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేట్లు ఉన్నం రవణమ్మ, వేమూరు చిన్నమాలకొండయ్య, కొణిదెల అరుణ, కేతినేని చిన్నమ్మి, నూక తోటిఆదెమ్మ, గుంటగాని యాకోబు, ఏసేబు, కోడూరి తిరుపాలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

హనుమంతునిపాడు : మండల పరిధిలోని వాళ్లచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మల్లెల వెంకటసుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గాయం తిరుపతిరెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వరరెడ్డి, గాయం కష్ణారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీలో అవకతవకలపై విచారణ

శింగరాయకొండ : శింగరాయకొండ పంచాయతీలో గతంలో చోటు చేసుకున్న అవకతవకలపై కనిగిరి డివిజనల్ పంచాయతీ అధికారి శోభన్ బాబు ఆధ్వర్యంలో బుధవారం విచారణ జరిపారు. శింగరాయకొండ పంచాయతీలో అవినీతి జరిగినట్లు గతంలో కొందరు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎల్‌పిఒ పద్మ విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. ఆనివేదిక ఆధారంగా ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఇటీవల మళ్లి కొందరు స్పందనలో ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా కనిగిరి డిఎల్ పిఒ శోభన్ బాబును డిపిఒ నారాయణరెడ్డి విచారణ అధికారిగా నియమించారు. దీంతో గతంలో సస్పెండైన పంచా యతీ కార్యదర్శి శరత్ బాబు, జూనియర్ అసిస్టెంట్ శైలజ, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్‌ను కార్యాలయానికి పిలిపించి విచారించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి అంజలీదేవి, ఇన్‌ఛార్జి కార్యదర్శి సైదులు, రామయ్య పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలి

అర్ధవీడు : మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అర్ధవీడు మండలం ఇలాకాలో సుమారు 200 ఎకరాల అసైడ్ భూమి అన్యాక్రాంతమైనట్లు ఎపి రైతు సంఘం నాయకుడు గాలి వెంకటరామిరెడ్డి తెలిపారు. అన్యాక్రాంతమైన భూములను గుర్తించి పేదలకు పంచాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని నారాయణ పల్లె, పాపినేనిపల్లి, అంక భూపాలెం, అర్ధవీడు. శంకరాపురం. కాకర్ల గ్రామాల్లో వందలాది ఎకరాల అసైడ్ భూములు ఉన్నట్లు తెలిపారు. వాటిని కొందరు ఆక్రమించి 9-77 అసైడ్ చట్టాన్ని ఉల్లం ఘించి అనుభవిస్తున్నారు ఆ భూములను పిఒటి యాక్ట్ ద్వారా స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బంకు అప్పలస్వామి, శ్రీనివాసులు, దానియేలు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలి

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా నాయకులు ఎస్‌కె.బాబు, జె. జయంతిబాబు తెలిపారు. ప్రచారభేరిలో భాగంగా మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాబు, జయంతి బాబు మాట్లాడుతూ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పాలన సాగిస్తున్న ప్రదానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలన్నారు. లేక పోతే ప్రజల జీవనం ప్రశ్నార్ధకం మారుతుందన్నారు. ఈపాటికే నిత్యావర సరకుల ధరలు పెరిగాయన్నారు పన్నుల భారం పెరిగిందన్నారు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేదలపై భారాలు మోపుతున్నట్లు విమర్శించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,ప్రతిపక్ష నేత చంద్రబాబనాయుడు నోరు మెదపడం లేదని విమర్శించారు. ప్రజల త్యాగాలతో సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్లకు కారు చౌకగా కట్టుబెడుతున్నట్లు తెలిపారు. ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకుడు ఎస్‌కె.మాబు

బిజెపిని వ్యతిరేకించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం సరైన పద్ధతి కాదన్నారు. బిజెపి మతోన్మాద ప్రజావ్యతిరేక విదానాలను వ్యతిరేకిస్తున్న సిపిఎం నాయకులను కేరళ ,త్రిపుర, బెంగాల్‌లో హత్య చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.బసవపున్నయ్య , యు. వెంకటేశ్వర్లు, సిపిఎం సానూభూతి పరులు పాల్గొన్నారు . **టంగుటూరు :** మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ఐకమత్యంగా తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.బాలకోటయ్య పిలుపునిచ్చారు. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల 29న సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ వీధి వ్యాపారులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద, కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలు దేశానికి ప్రమాదంగా పరిణవించాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కెజి. మస్తాన్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. వీరారెడ్డి, సిపిఎం మండల కన్వీనర్ వేసుపోగు మోజస్, నాయకులు టంగుటూరి రాము, మల్లాల యానాది, కొల్లాబత్తిన శ్రీనివాస్, సిపిఐ నాయకులు గద్దల బాలకోటయ్య ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు. **కొత్తపట్నం :** ప్రజా వ్యతిరేక విధానాలను అవంలబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభు త్వాన్ని సాగనంపాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్. స్వామిరెడ్డి తెలిపారు. ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలో మాట్లాడారు. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ఒంగోలులో గురువారం నియోజక వర్గ స్థాయి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభల్లో కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, నవీన్, కె. భాగ్యలక్ష్మి, రాజశేఖర్, కె. శ్రీను పాల్గొన్నారు.

'కంది'కి నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-కొండపి

కంది పంటకు ఇన్సూరెన్సు ద్వారా నష్టపరిహారం చెల్లించాలని ఎపి రైతు సంఘం డిమాండ్ చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు తెలిపారు. మండల పరిధిలోని పెరిదేపి గ్రామంలో ఎపి రైతు సంఘం నాయకులు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల అధ్యక్షుడు సానా శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించాడు. సమావేశ నిర్ణయాలు మండల కార్యదర్శి ముప్పరాజు చినబ్రహ్మయ్య పత్రికలకు తెలిపారు. కొండపి మండలంలో సుమారు 3 వేల ఎకరాల్లో కంది పంట సాగు చేసినట్లు తెలిపారు. పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పమిడి వెంకటరావు మాట్లాడుతూ దెబ్బతిన్న కంది పంటకు పూర్తిగా ఇన్సూరెన్సు అమలు చేయాలని అన్నారు.

మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, ఎం.శ్రీకృష్ణ, ఎం.కొండయ్య, సిహెచ్.బ్రహ్మయ్య, తొట్టెంపూడిశేషారావు, కామాని బ్రహ్మయ్య, సందడి రమణయ్య పాల్గొన్నారు

అభివృద్ధిపై సెల్ఫీ చాలెంజ్‌కు శ్రీకారం : ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఎక్కడ అంటూ సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్ట్ ,సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, రైల్వేలైన్,నిమ్జ్ ,ట్రిపుల్ ఐటి కళాశాల సాధన కోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్, ట్రిపుల్‌ఐటి కళాశాల, టిడ్కో నివాసాలు, నిమ్జ్, టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ ప్రదేశాలలో సెల్ఫీదిగి అభివృద్ధిపై దృష్టి సారించాలని వైసిపి నాయకులు, ప్రభుత్వానికి చాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, తమ్మినేని వెంకటరెడ్డి,షేక్ ఫిరోజ్, తిరుపాలు పాల్గొన్నారు.

విద్యార్థులు అద్భుతాలు సాధించవచ్చు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

చదువు, విజ్ఞానాన్ని మన జీవితం కోసమే అని అర్థం చేసుకుని... విద్యలో లోతులు, ప్రయోజనాలు, ఉపాధి రంగంలోని విస్తృత అవకాశాలు తెలుసుకుని అధ్యయనం చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల కోసం 'భవిష్యత్ ప్రణాళికలు-విజయ మార్గాలు' గురించి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి విపులంగా మాట్లాడారు. జావా ప్రోగ్రామింగ్, డేటా సైన్స్ రంగాల ఉపాధితో పాటు బ్యాంకింగ్, నావీ, ఎయిర్‌ఫోర్స్, మెడికల్, ట్రాన్స్‌పోర్టు, డిఫెన్స్, ఇండస్ట్రీస్ తదితర విభాగాలలో 500లకు పైగా సర్వీసెస్ అందించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

మధుసూదన్, కళాశాల డైరెక్టర్లు విఆర్‌కె. ప్రసాద్, జిఎల్. రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.పవన్‌కుమమార్, అధ్యాపకులుంఘవేంద్ర, హెచ్.శ్రీలక్ష్మి, జె.రాము, పోలిరెడ్డి, పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వసతి దీవెన చెక్కులు అందజేత

కొండపి : మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న వసతి దీవెన చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. స్త్రీ శిశు సంక్షేమ సంఘం చైర్మన్ మరియు కొండపి జడ్‌పిటిసి మారెడ్డి అరుణవెంకటాద్రి చేతుల మీదుగా ఈ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి దానయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిపాడులో అన్నదానం

మద్దిపాడు : తమ తల్లిదండ్రుల జ్ఞాపకర్థం సాతులూరి నాగేశ్వరావు దంపతులు మణికంఠచారి మెమోరియల్ చారిటబుల్ టస్ట్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

సంతనూతలపాడు లోని షైనింగ్ స్టార్స్ ఎలైట్ స్కూల్‌లో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవార రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సనత్ కుమార్, స్కూల్ కరస్పాండెంట్ అనిత, వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, గామ సర్పంచి దర్శి నాగమణి, పాఠశాల ఫౌండర్ చెరుకూరి నరసింహ స్వామి, ఒంగోలు ట్రినిటీ స్కూల్ కరస్పాండెంట్ కొప్పోలు సురేష్, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు నార్నె మాధవిలత, టిడిపి నాయకులు చెరుకూరి హరికష్ణ, ఇంద్ర బాబు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం ఢిల్లీ పబ్లిక్ స్కూలులో అండర్- 17 చాంపియన్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మారం వెంకారెడ్డి టీమ్ విజేతగా నిలిచింది. మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్, ఎంవిఆర్ గ్రానైట్స్ అధినేత మారం వెంకారెడ్డి సహాయ సహకారాలతో ప్రకాశంజిల్లా తరుపున పోటీల్లో పాల్గొని విజయం సాధించారు. తన నివాసంలో విజేతలను మారం వెంకారెడ్డి బుధవారం అభినందించి క్రీడాదుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకారెడ్డి మాట్లాడుతూ క్రీడలంటే తనకు చాలా మక్కువని తెలిపారు. క్రీడాకారులకు తమవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కె.రవి,కెప్టెన్ అజయ్,వైస్ కెప్టెన్ గౌతమ్, మేనేజర్ వెంకటేష్, వర్షిత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

లంక భూములకు పట్టాలు ఇవ్వడానికి

ప్రతిపాదనలు సిద్ధం చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

లంక గ్రామాల భూములకు అసైన్డ్ పట్టాలు ఇవ్వడానికి తహశీల్దార్లు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. లంక గ్రామాల భూములను అనుభవిస్తున్న వారికి భూమిహక్కు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. భూ పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇందుకోసం సమగ్ర వివరాలను అసైన్డ్ కమిటీకి అందజేయాల్సి ఉందన్నారు. మే నెల 2వ తేదీలోగా స్పష్టమైన నివేదిక కలెక్టరేటుకు అందించాలన్నారు. రీసర్వేలో 2,200 మంది భూహక్కుదారుల ఫొటోలను అనుసంధానించలేకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. వెబ్ ల్యాండింగ్‌లో సమగ్ర వివరాలు ఉండాలన్నారు. రెవెన్యూకు సంబంధించిన అర్జీలే

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

స్పందనలో అధికంగా వస్తున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు సరిగా పనిచేయకపోవడంతోనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఫిర్యాదులకు తక్షణమే పరిష్కార మార్గం చూపాలని, అవగాహన లేకపోతే తెలుసుకోవాలని ఆయన సూచించారు. మినీ ఫిష్ రిటైల్ షాపులు 276 ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం కాగా ప్రస్తుతం 74 దుకాణాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటికీ లక్ష్యాలను చేరుకోకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. నిజాంపట్నంలో 280 ఎకరాలలో ఆక్వా పార్కు ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. హార్బర్ కోసం 22 ఎకరాల భూసేకరణ పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ రంజిత్‌బాషా మార్గనిర్దేశం చేశారు. ప్రధానంగా ఎనిమిది అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. 200 మంది తీవ్రపోషణ లోపానికి గురై ప్రమాద స్థాయిలో అనారోగ్యంతో బాధపడుతుంటే పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. లబ్ధిదారులను ఒక్కొక్కరిని పర్యవేక్షించాలని ఆదేశించారు. వారికి అందుతున్న పోషణ, ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు కలెక్టరేటుకు వివరాలు అందేలా ఆన్‌లైన్‌లో నివేదించాలన్నారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో డిఆర్‌ఓ కె లక్ష్మీశివజ్యోతి, ఆర్‌డిఓలు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పిల్లలకు సకాలంలో ఆహారం అందించాలి

ప్రజాశక్తి-సంతమాగులూరు

అంగన్‌వాడీ సహాయకులు మెనూ ప్రకారం వంటలు వండి సమయానికి పిల్లలకు అందించాలని సిడిపిఓ డి సుధ తెలిపారు. బుధవారం ఐసిడిఎస్ కార్యాలయంలో, ప్రాజెక్టు సమావేశం సిడిపిఓ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ, సహాయకులు ఏడబ్ల్యుసి తీయాలని, ప్రతిరోజు సమయానికి పిల్లలకు పాలు, గుడ్డు ఇవ్వాలని అన్నారు. ప్రతి బుధవారం పిల్లలకు చేతి గోర్లు కత్తిరించాలని, పిల్లలు పరిశుభ్రంగా ఉండేవిధంగా తీర్చిదిద్దాలని అన్నారు. మంచి అలవాట్లు నేర్పించాలన్నారు. ఖాళీ గోతాలు, సంచులను మడతవేసి పక్కనే సర్దిపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు ఎం నాగరాజకుమారి, జి ప్రమీల, ఎస్ సలోమి, ఏ విజయనిర్మల, టి శిరీష, సిహెచ్ సుజాత, కె పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమంతకు గుడి కడుతున్న అభిమాని

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సినీ తారలపై ప్రేక్షకుల అభిమానం పలురకాల్లో ఉంటుంది. సినీ నటులను విపరీతంగా ప్రేమించే అభిమానులు తమ ప్రేమను చాటుకోవడానికి పలు మార్గాల్లో తమ ప్రయత్నాలు చేస్తారు. హీరోలు, హీరోయిన్ల కోసం ఏమైనా చేస్తారు అభిమానులు. తమ అభిమాన

నిర్మాణంలో ఉన్న గుడి

తారల కోసం అభిమానులు గుడి కడతారన్న విషయం తెలిసిందే. అలా ఇప్పటికీ పలువురికి గుడి కట్టారు వారి అభిమానులు. ఇప్పుడు ఆ జాబితాలోకి స్టార్ హీరోయిన్ సమంత చేరిపోయింది. 'ఏ మాయ చేశావే' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయి అందరినీ మాయ చేసిన సమంత. మొదటి సినిమాతోనే మంచి అభిమానాన్ని పొందింది. సమంత వీరాభిమాని ఒకరు ఆమెకు గుడి కడుతున్నాడు. సీనియర్ హీరోయిన్ ఖుష్బూ, నయనతార, హన్సిక, నిధి అగర్వాల్, నమితకు వారి అభిమానులకు గుడి కట్టారు. ఇప్పుడు ఆ హీరోయిన్ల జాబితాలోకి సమంత చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా చుండూరు మండలం ఆలపాడుకు చెందిన సందీప్ సమంతకు వీరాభిమాని. ఆమె మయోసైటిస్ బారిన పడినప్పుడు

సమంత విగ్రహం

కోలుకోవాలంటూ తిరుపతి, చెన్నై, నాగపట్నంలలో మొక్కుబడి యాత్ర చేశాడు. ఇప్పుడు ఆలపాడులోని తమ సొంత ఇంట్లో సమంత కోసం అతను గుడి కడుతున్నాడు. ప్రస్తుతం గుడి నిర్మాణ పనులు పూర్తికావచ్చాయి. ఏప్రిల్ 28న సమంత పుట్టినరోజు. ఆరోజుకు ఈ గుడి నిర్మాణ పనులు పూర్తిచేసి అదేరోజున గుడిని ప్రారంభించనున్నట్లు చెబుతున్నారు. ఏపీలో గుడి కట్టించుకున్న తొలి హీరోయిన్‌గా సమంత నిలిచినట్లయింది.

లోకేష్‌తో పాదయాత్రలో పాల్గొన్న సజ్జా వెంకటేశ్వర్లు

లోకేష్ పాదయాత్రలో సజ్జ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీరాల: కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గంలో కొనసాగుతున్న టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో చీరాల టిడిపి నాయకులు సజ్జ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సుమారు గంటకు పైగా లోకేష్‌ను అనుసరిస్తూ పాదయాత్రలో నడిచారు. వివిధ రాజకీయ అంశాలను, ప్రజల సమస్యలను, చేనేతల సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గత కొంతకాలంగా ఆయన పార్టీ అధినేతకు దగ్గరగా ఉండటం, లోకేష్ పాదయాత్రలో సజ్జ వెంకటేశ్వర్లు పాల్గొనడం చీరాల నియోజకవర్గంలోని టిడిపి నేతల్లో చర్చనీయాంశమైంది.

'వసతి దీవెన'ను వినియోగించుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జగనన్న వసతి దీవెన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లో జగనన్న వసతి దీవెన నిధుల విడుదలపై ముఖ్యమంత్రి వర్చువల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న వసతి దీవెన పేద విద్యార్థులకు మంచి అవకాశమన్నారు. పేద విద్యార్థుల చదువుకు పేదరికం ఆటంకం కాకూడదని విద్యా దీవెనతో పాటు వసతి దీవెన కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. బాపట్ల జిల్లాలో 30, 611 మంది ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు సంబంధించి 27,439 మంది తల్లుల ఖాతాలకు రూ.29.16 కోట్ల నిధులు విడుదల చేసినట్లు ఆయన



వసతి దీవెనను చెక్కు రూపంలో అందజేస్తున్న కలెక్టర్

చెప్పారు. ఈ సందర్భంగా రూ.29.16 కోట్ల మెగా చెక్‌ను విద్యార్థుల తల్లులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దెబోరా, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కల్పన, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని, నరేంద్రమోదీని గద్దె దింపాలని సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. మండల కేంద్రం భట్టిప్రోలులో బుధవారం ప్రచారభేరి జరిగింది. మోడీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రథం సెంటర్లో జరిగిన కార్యక్రమంలో సింగరకొండ మాట్లాడుతూ మోడీ పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండగా బ్యాంకుల నుంచి లక్షల కోట్లు రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన అదానీ, అంబానీలకు ప్రభుత్వ ఆస్తులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ మోడీ విధానాల నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు రాష్ట్రంలో ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు జరిగే ప్రచార

మాట్లాడుతున్న నాయకులు

యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు జి బాలాజీ, సిపిఎం నాయకులు సిహెచ్ మణిలాల్, జి సుధాకర్, ఎం సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, బి సుబ్బారావు, వి వెంకట్రామయ్య, అహరోను, దీపాల సత్యనారాయణ, జి నాగరాజు తదితరులు ఉన్నారు.

న్యాయమూర్తులకు వీడ్కోలు సభ

ప్రజాశక్తి-పర్చూరు

లోక్ అదాలత్‌లు, న్యాయ విజ్ఞాన సదస్సుల నిర్వహణలో న్యాయవాదులు ఎంతో సహకారం అందించారని పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి ఎం కుముదిని అన్నారు. బదిలీపై వెళుతున్న న్యాయమూర్తులకు పర్చూరు కోర్టు ప్రాంగణంలో వీడ్కోలు సభ నిర్వహించారు. సీనియర్ జడ్జి కుముదిని, జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు నాయక్‌లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కుముదిని మాట్లాడుతూ త్వరగా కేసులు పరిష్కారం చేయటంలో న్యాయవాదులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. న్యాయవాదులను అభినందించారు. జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ పర్చూరులో తనకు లభించిన ఆదరణ ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. సీనియర్

జడ్జిలను సన్మానిస్తున్న న్యాయవాదులు

సివిల్ జడ్జి ఎం కుముదిని గుంటూరుకు, నాగేశ్వరరావు నాయక్ తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురానికి బదిలీ అయ్యారు. న్యాయమూర్తులను, వారి కుటుంబ సభ్యులను బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొల్లా నరేంద్ర కుమార్, రావి శ్రీనివాసరావు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల విద్యార్థి ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీ, వైజాగ్‌లో జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ పొందినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీ వారు విశాఖ పట్టణంలో నిర్వహించిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో కళాశాలలో బి టెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి జె చైతన్య గణేష్ పవర్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. జె చైతన్య గణేష్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 105 కేజి కేటగిరిలో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. చైతన్య గణేష్ జిబుమ్ రియల్జిమ్ దగ్గర శిక్షణ పొందినట్లు తెలిపారు. పవర్ లిఫ్టింగ్ పోటీలలో 105 కెజి కేటగిరిలలో జె చైతన్య గణేష్ సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు సిఎస్‌ఇ విభాగాధిపతి డాక్టర్ హరిణి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

చెత్త సంపద కేంద్రంలో అధికారులు

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని బుధవారం బాపట్ల మండలం పూండ్ల గ్రామ పంచాయతీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి జే మరియమ్మ మాట్లాడుతూ వర్మి కంపోస్టు తయారు చేసి సరఫరా చేస్తున్నానని, వాన పాములు ఇతర పంచాయతీలకు కేజి రూ.50 చొప్పున అందిస్తున్నామని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో ప్రథమ స్థానంలో పూండ్ల గ్రామం ఉందన్నారు. పరిశుభ్రత హరిత గ్రామ పంచాయతీ క్రమంలో రెండో స్థానంలో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నన్నం నరసింహారావు, సచివాలయం కన్వీనర్ మహేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర, నాయకులు చాంద్ బాషా, వైసిపి గ్రామ కన్వీనర్ రత్తయ్య పాల్గొన్నారు.

సర్పంచ్ దాతృత్వం.. చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

చలివేంద్రాల ఏర్పాటు హర్షణీయమని పూండ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియమ్మ అన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి సొంత డబ్బులతో గ్రామంలోని రెండు ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ నన్నం నరసింహారావును అభినందించారు. బుధవారం గ్రామంలోని బస్టాండ్, మెయిన్ బజారులో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తనవంతు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్‌బాషా, మహేంద్ర, నాగేంద్ర, అప్పికట్ల పీఏసిఎస్ డైరక్టర్ రత్తయ్య పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
చిరునవ్వు లతో పలకరిస్తూ...
ఆత్మీయంగా స్నేహ హస్తం అందిస్తూ..
సవాళ్ళ ను అధికమించడం లో వెన్నుతట్టి ప్రోత్సాహిస్తూ..
అందరివాడుగా.. మా అందరి హృదయాలకు
చేరువై స్ఫూర్తిదాయకంగా నిలిచిన ,
రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు
శ్రీ ఆదిమూలపు సురేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ..
వారి భావిజీవితం మరింత అభివృద్ధికరంగా
నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కాంక్షిస్తూ...
దగ్గుల వేణుగోపాల్ రెడ్డి
సొసైటీ ప్రెసిడెంట్, త్రిపురాంతకం
శిరసాని కృష్ణారెడ్డి
సొసైటీ ప్రెసిడెంట్ మిట్టపాలెం
త్రిపురాంతకం మండలం - ప్రకాశంజిల్లా

పుట్టినరోజు శుభాకాంక్షలు
ప్రజా బాంధవుడు, మృదు స్వభావి,
విద్యావంతుడు,
స్నేహశీలి, మా ప్రియతమ నేత
గౌ. శ్రీ రాష్ట్ర పురపాలక,
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి
డాక్టర్ ఆదిమూలపు సురేష్ గారి
పుట్టిన రోజు సంధర్భంగా
వారికివే మా శుభాకాంక్షలు..
దుగ్గెంపూడి సుబ్బారెడ్డి
సర్పంచ్
గంజివారిపల్లి,యర్రగొండపాలెం
అన్నపురెడ్డి అంజిరెడ్డి
సచివాలయ కన్వీనర్
గంజివారిపల్లి,యర్రగొండపాలెం
భూమని వీరన్న
సచివాలయ కన్వీనర్
గంజివారిపల్లి,యర్రగొండపాలెం

జన్మదిన శుభాకాంక్షలతో..
చెరగని చిరునవ్వే ఆభరణం
తరగని ఆత్మ విశ్వాసమే ఆయుధం
ప్రతినిత్యం ప్రగతి వైపు పయనం
అందరి మంచిని కాంక్షించే అరుదైన వ్యక్తిత్వం కలిగిన
మా ప్రియమైన నేత రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి
గౌ.శ్రీ డాక్టర్ ఆదిమూలపు సురేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
సయ్యద్ షాబీర్ బాషా
జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు
యర్రగొండపాలెం

జన్మదిన శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక
మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి
గౌ|| డాక్టర్ ఆదిమూలపు సురేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు.... ఇలాంటి ఆనందం
కలిగించే వేడుకలు మరెన్నో
జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తూ...
కె.డానియేలు జోసఫ్
కమిషనర్, పొదిలి నగర పంచాయతీ

జన్మదిన శుభాకాంక్షలు...
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక
మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి
గౌ|| డాక్టర్ ఆదిమూలపు సురేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు....
ఇలాంటి ఆనందం కలిగించే
వేడుకలు
మరెన్నో జరుపుకోవాలని
భగవంతుని ప్రార్థిస్తూ...
గుమ్మా పద్మజ, యల్లేష్
ఎంపిపి, పెద్దదోర్నాల

జన్మదిన శుభాకాంక్షలు
మృదుస్వభావి అభివృద్ధి కాముకులు
రాష్ట్ర పట్టణాభివృద్ధి
పురపాలక శాఖ మాత్యులు
శ్రీ ఆదిమూలపు సురేష్ గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
కోట్ల సుబ్బారెడ్డి
ఎంపీపీ త్రిపురాంతకం
ఎనిబెరా శైలజ
సర్పంచి ,దూపాడు
త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
మల్లెపూవు లాంటి మనసుతో... నీడ నిచ్చే మహావృక్షం లా..
ఎంతోమంది కి ఉపాధినిస్తూ..ప్రజాసేవ లో పదవులకే వన్నెతెచ్చి,
ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలన్న ఆశయాన్ని
అడుగడుగునా ఆచరిస్తూ.. నిత్యం మాకు స్ఫూర్తి నిచ్చే ..,
రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మంత్రి వర్యులు
శ్రీ ఆదిమూలపు సురేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ..
వారి భావిజీవితం నిండు నూరేళ్లు ప్రజాసేవ లో
సాగాలని కోరుకుంటూ..
వై. నీరజ
మండల వ్యవసాయ శాఖ అధికారి
మండల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్
త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
ఇచ్చిన మాటకు కట్టుబడి మనస్తత్వం..
ప్రజా సమస్యల పరిష్కారానికి
అలుపెరగని ఓర్పు
రాష్ట్ర పట్టణాభివృద్ధి
పురపాలక శాఖ మంత్రి
శాసనసభ్యులు
శ్రీ ఆదిమూలకు సురేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలతో...
బోయలపల్లి కృపావతి,
సర్పంచ్, రాజుపాలెం,
త్రిపురాంతకం మండలం
కె.కళ్యాణి
పంచాయతీ కార్యదర్శి, రాజుపాలెం,
త్రిపురాంతకం మండలం
రాజుపాలెం పంచాయతీ పాలకవర్గం మరియు సచివాలయ సిబ్బంది